TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య  సంపుటి 1  సంచిక 39  ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . శుక్రవారం 26 డిసెంబర్ 2025  వెల 4:00

# చిలుక పలుకులు పలుకుతున్న మాజీ మంత్రీ... అనాడు ఏమున్నదీ ఈనాడు ఎంతున్నదీ అంతా తెలుసులే



## - రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడా శాఖల మంత్రి వాకిటి శ్రీహరి

**వనపర్తి, డిసెంబర్ 25 (నిజాయితీ) :** భజనలు చేయడం కాదు వాస్తవాలను సి ఎం దృష్టికి తీసుకెళ్లండి.... మాజీ ఎంపీ వి హెచ్ హనుమంత్ రావు పాలమూరు రంగారెడ్డి మీద ఎవరి తోనే వ్యాసాలు రాసి ఆయన పేరు పెట్టుకుంటాడు.... ఎమ్మెల్యే మేఘా రెడ్డి

పార్టీ కోసం పని చేయని వాళ్లకు పదవులునండవు.... రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, జిల్లా డిసిసి అధ్యక్షులు శివ సేనా రెడ్డి వనపర్తిలో చిలుక పలుకులు పలుకుతున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కి ఆనాడు ఉన్నది ఈనాడు ఉన్నది ఏంటో తనకు తెలుసునని పర్యాటక, అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు వ్యాగంగా విమర్శించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి పదవి భాధ్యతలు చేపట్టారు. ముందుగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి శివ సేనా రెడ్డి జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంను ప్రారంభించి అనంతరం ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్‌లో సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి జూపల్లి కృష్ణా రావు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 22 మంది సిఎంలు చేసిన అప్పు 60 వేల కోట్లు అప్పు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రాజెక్టులు నిర్మిస్తే గడిచిన 10 ఏండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం 8 లక్షల కోట్లు అప్పు చేసిందని, అందుకు సంబందించి మిత్తీలను కడుతూనే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అక్షయ పాత్ర లాంటి రింగ్ రోడ్డును గత ప్రభుత్వం రూ 7 వేల కోట్లకు అమ్మి రైతు భరోసా కింద 5వేల కోట్లు ఇచ్చారని వరుస విజయాలు కాంగ్రెస్ సాదిస్తున్నారని గ్రహించిన కేసిఆర్ బయటకు వచ్చి తోలు తీస్తాము అని అంటున్నాడని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీలో వార్డు మెంబెర్ నుండి మంత్రిగా ఎదిగా.... రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

కాంగ్రెస్ పార్టీ లో వార్డు మెంబెర్ నుండి మంత్రి వరకు అయ్యాయని పని చేసే ప్రతి ఒక్కరిని గుర్తించేది కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. వనపర్తి లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది అందుకు నిదర్శనం మేఘా రెడ్డి ఎమ్మెల్యే, చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, శివ సేనా రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, జిల్లా డిసిసి అధ్యక్షులు పదవులు తెచ్చుకున్నారన్నారు.

2009, 2014, 2018 ల టికెట్ రాలేదు కాంగ్రెస్ పార్టీ వీడలేదని అందుకే 2023 టికెట్ వచ్చిందని మక్తల్ నియోజకవర్గ ప్రజలందరు ఆశీర్వదించి ఎమ్మెల్యే ను చేస్తే సి ఎం రేవంత్ రెడ్డి నన్ను మంత్రిని చేసారన్నారు.

సిఎం దగ్గర భజన చేయకండి వాస్తవాలు చెప్పండి....మాజీ ఎంపీ విహెచ్ హనుమంత్ రావు

సిఎం రేవంత్ రెడ్డి దగ్గర మంత్రులు భజన చేయవద్దని ప్రజా క్షేత్రంలో ఉన్న ఇబ్బందుల గురుంచి వాస్తవాలను చెప్పాలని మాజీ ఎంపీ

వివరాలు 2లో

# ప్రభుత్వ టీచర్లే హంతకులు..!

## - తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

### నాగర్‌కర్నూల్ జిల్లా





**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 25 (నిజాయితీ) :** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారిని సమాజంలో ఉన్నతులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వ టీచర్లే తమ శారీరక సుఖం కోసం వివాహేతర సంబంధాలు పెట్టుకుంటున్నారు. అందుకు అడ్డుగా ఉన్న భర్తలను అతి దారుణంగా హతమారుస్తున్నారు. రాష్ట్రంలో మేడిపల్లి ఘటన మరువక ముందే నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ టీచర్ మరో ప్రభుత్వ టీచర్ సహాయంతో తన భర్తను హతమార్చిన ఘటన తీవ్ర కలకలం రేపుతుంది.

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని మారుతీనగర్ కాలనీలో నవంబర్ 25న లక్ష్మణ్ నాయక్ (38) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై అచ్చంపేట సీఐ నాగరాజు బుధవారం కేసు వివరాలను వెల్లడించారు. మృతుడి సోదరుడు శ్రీరామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. లక్ష్మణ్ నాయక్ భార్య పద్మ (30) ఉప్పునుంతల మండలం బట్టుకాడిపల్లి తండా ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ టీచర్ గా పని చేస్తోంది. అదే మండలంలోని తాడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రాతావత్ గోపి (36)తో ఆమెకు గత ఏడాది కాలంగా వివాహేతర సంబంధం ఏర్పర్చుకుంది. గతంలో రంగారెడ్డి జిల్లాలో గురుకుల పాఠశాలలో కాంట్రాక్టు ఉపాధ్యాయుడిగా పనిచేసిన లక్ష్మణ్ నాయక్, భార్యకు పోస్టింగ్ రావడంతో అచ్చంపేటకు వచ్చి ఖాళీగానే ఉండేవాడు. తమ అక్రమ సంబంధానికి లక్ష్మణ్ అడ్డుగా ఉన్నాడని భావించిన పద్మ, గోపి అతడిని హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. నవంబర్ 24 రాత్రి నిద్రిస్తున్న లక్ష్మణ్ నాయక్ గొంతు, ప్రైవేట్ పార్ట్ లను నులిమి, హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. మరుసటి రోజు ఉదయం ఏమీ తెలియనట్టుగా పద్మ పాఠశాలకు వెళ్లి, ఇంటి యజమానికి ఫోన్ చేసి భర్త స్పందించడం లేదని చెప్పింది. మధ్యాహ్నం హడావుడిగా ఇంటికి వచ్చి భర్త మృతి చెందినట్లు అందరినీ నమ్మించింది.

దర్యాప్తులో హత్య అనంతరం పద్మ తన సమీప బంధువు నర్సింహకు ఫోన్ చేసి విషయం తెలిపినట్లు పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ మేరకు పద్మ, రాతావత్ గోపిలను బుధవారం అరెస్టు చేసి, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి స్పందన ఎదుట హాజరుపరచగా, 14 రోజుల రిమాండ్ విధించారు.

# పాలమూరు రంగారెడ్డి దృష్టి మరల్స్ అందుకే కేసీఆర్ పై సీఎం రేవంత్ విమర్శలు

## - మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి.




**హైదరాబాద్, డిసెంబర్ 25 (నిజాయితీ) :** కృష్ణానది నీటి వాటా విషయంలో తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతోందని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు అంశాన్ని దృష్టి మరల్స్ ఎందుకే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి కేటీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలకు పాల్పడుతున్నారని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన, ఆక్రోశం నిన్న స్పష్టంగా బయటపడిందని వ్యాఖ్యానించారు. తలుపు వేసుకుని ఏడ్చినట్టుగా మీటింగ్‌కు వచ్చారని ఎద్దేవా చేశారు. పాలమూరు, రంగారెడ్డి అంశాల నుంచి దృష్టి మళ్లించేందుకే సీఎం బూతులు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై మాట్లాడే దమ్ము, ధైర్యం ఉంటే పోలీసుల రక్షణ లేకుండా మహిళల వద్దకు వెళ్లి రూ.2,500 వస్తుందా లేదా అడగాలని సవాల్ విసిరారు.

రాష్ట్రంలో ఎమ్మెల్యేలు జేబుల్లో కత్తెరలు పట్టుకుని తిరుగుతున్నారని, అసెంబ్లీ సమావేశాలను ప్రత్యేకంగా పెట్టి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, వారి కుటుంబ సభ్యులను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కేసీఆర్‌ను తిట్టేందుకే ప్రజలు రేవంత్ రెడ్డికి ఓట్లు వేశారా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? అంటూ ప్రశ్నించారు.

రేవంత్ రెడ్డి హామీలు అన్నీ మోసమేనని, మొత్తం 420 రాజకీయమని ఆరోపించారు. సీఎం పదవి నుంచి దింపిన తర్వాతే కేసీఆర్ పులిలా అసెంబ్లీకి వస్తారని వ్యాఖ్యానించారు. సీఎం భాష కారణంగా పారిశ్రామికవేత్తలు రాష్ట్రం విడిచిపోతున్నారని, మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతిపై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. తమకు బూతులు మాట్లాడే సంస్కారం లేదని, కేసీఆర్ సంస్కారమే తమకు నేర్పారని చెప్పారు. తొలిసారి ఎమ్మెల్యేలు అయినవారే కేసీఆర్‌ను తిట్టడం సిగ్గుచేటన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ ఎవరు అడ్డొచ్చినా కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేస్తామని స్పష్టం చేశారు.




# సమ్మె సైరన్ మోగించిన జొమాటో, స్విగ్గి..!

## - క్రిస్మస్, న్యూ ఇయర్ వేల డెలివరీ వర్కర్ల నిర్ణయం







**హైదరాబాద్, డిసెంబర్ 25 (నిజాయితీ) :** దేశవ్యాప్తంగా డెలివరీ వర్కర్లు క్రిస్మస్ డిసెంబర్ 25, న్యూ ఇయర్ డిసెంబర్ 31 రోజుల్లో సమ్మెకు పిలుపునిచ్చారు. జోమాటో, స్విగ్గీ, బ్లింకిట్, జెప్టో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్లాట్‌ఫామ్‌ల డెలివరీ పార్టనర్లు రెండు గంటల పాటు పని బహిష్కరణ చేస్తూ, పని పరిస్థితులు మెరుగుపరచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమ్మె వల్ల పండుగ సీజన్‌లో ఆర్డర్లు ఆలస్యం కావడం, రద్దవుతున్నాయి. ఇటు క్రిస్మస్, న్యూ ఇయర్ వేల డెలివరీ పార్ట్నర్స్ సమ్మెలోకి దిగడంతో వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (టిజిపిడబ్ల్యూయు) ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్-బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ( ఎఫ్ఏటి) ఈ సమ్మెకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం మెట్రోలు, టైర్-2 నగరాల్లో పాల్గొనే అవకాశం ఉంది, ముఖ్యంగా గుర్గావ్, ఢిల్లీలో డెలివరీలు ప్రభావితమయ్యాయి. తొలి రోజు క్రిస్మస్ రోజు సమ్మె జరిగింది, 31వ తేదీకి మరో సమ్మె ఉందని ప్రకటించాయి. ప్రధాన డిమాండ్లు న్యాయమైన, పారదర్శక వేతనాలు, అల్గారిథమ్ ఆధారిత డిస్క్రిమినేషన్ ఆపాలని డిమాండ్ చేస్తున్నాయి. 10 నిమిషాల డెలివరీ మోడల్స్ ఉపసంహరించాలి, భద్రతా పరికరాలు, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కల్పించాలి.ఐడి డీయాక్టివేషన్, పెనాల్టీలు ఆపి, రెస్ట్ బ్రేక్స్, సోషల్ సెక్యూరిటీ (హెల్త్ ఇన్సూరెన్స్, పెన్షన్) ఇవ్వాలి. సంభావ్య ప్రభావం పండగల సమయంలో ఫుడ్, గ్రాసరీ, ఇ-కామర్స్ డెలివరీలు గణనీయంగా ఆగిపోయే అవకాశం ఉంది. అయినా కంపెనీలు ఇంకా అధికారికంగా స్పందించకా పోవడం విశేషం, కానీ కొత్త లేబర్ కోడ్‌ల ప్రకారం వెల్ఫేర్ ఫండ్‌కు 1-2% టర్నోవర్ సహకరించాలి. గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రభుత్వ జోక్యం కోరుతున్నారు.

# పెద్దపులి కదలికలపై కృష్ణా నదిలో బార్డర్ పెట్రోలింగ్

**కొల్లాపూర్, డిసెంబర్ 25 (నిజాయితీ) :** కొల్లాపూర్ డిసెంబర్ 25 ( నిజాయితి ): కృష్ణా నది పరిసర అటవీ ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం ఉండవచ్చనే అనుమానంతో తెలంగాణ అటవీ శాఖ కొల్లాపూర్ రేంజ్, ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆత్మకూరు రేంజ్ అధికారులు కలిసి గురువారం స్టేట్ బార్డర్ జాయింట్ పెట్రోలింగ్ నిర్వహించారు.
ఈ సందర్భంగా అటవీ అధికారులు బోటు ద్వారా కృష్ణా నది పరిధిలో గస్తీ నిర్వహించి, పెద్ద పులి అడుగు జాడల కోసం విస్తృతంగా అన్వేషణ చేపట్టారు. పులి కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పులి సంచారం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా సోమశిల, అమరగిరి గ్రామాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి



వేళల్లో ఒంటరిగా అడవుల్లోకి వెళ్లవద్దని, ఏవైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.
ఈ జాయింట్ పెట్రోలింగ్ కార్యక్రమంలో కొల్లాపూర్ రేంజ్ అధికారి మాక్దుమ్ హుస్సేన్, సెక్షన్ అధికారులు ముజీబ్ ఘోరి, భయ్యన్న, నీలేష్, డ్రైవర్ నవీన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆత్మకూరు డివిజన్‌కు చెందిన అటవీ అధికారులు మద్దిలేటి, కావేరి, నవీన్ మరియు బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు,

# నట్టల నివారణ మందులతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది



**- మండల పశువైద్యాధికారులు డాక్టర్ కల్పన,డాక్టర్ అశోక్**

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 25 (నిజాయితీ) :** నట్టల నివారణ మందుతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని నాగర్ కర్నూల్ మండల పశు వైద్య అధికారులు డాక్టర్ కల్పన, అశోక్ తెలిపారు. గురువారం మండలంలోని నల్లవెల్లి, చందుపట్ల గ్రామాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 2568 గొర్రెలకు మరియు 555 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏటా ఈ టీకా వేసుకోవడం వల్ల గొర్రెలు మేకలు ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు,ఉపసర్పంచులు పశువైద్య సిబ్బంది, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

# చిలుక పలుకులు పలుకుతున్న మాజీ మంత్రీ...

మొదటి పేజీ తరువాయి

**సిఎం దగ్గర భజన చేయకండి వాస్తవాలు చెప్పండి.... మాజీ ఎంపీ విహెచ్ హనుమంత్ రావు**

సిఎం రేవంత్ రెడ్డి దగ్గర మంత్రులు భజన చేయవద్దని ప్రజా క్షేత్రంలో ఉన్న ఇబ్బందుల గురుంచి వాస్తవాలను చెప్పాలని మాజీ ఎంపీ విహెచ్ హనుమంత్ రావు అన్నారు. పాలమూరు అంటే గతంలో వలసలు ఉండే ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాలమూరు బిడ్డ సిఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారు.

**పాలమూరు రంగారెడ్డి మీద ఎవరి తోనే వ్యాసాలు రాసి ఆయన పేరు పెట్టుకుంటాడు.... ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

కేఎల్ఐ, బుద్దారం రైట్, లెఫ్ట్ కెనాల్, అన్ని కాంగ్రెస్ పార్టీ లో ఉన్నపుడు జరిగిందని అక్కడక్కడా బొక్కలు కొట్టి నేను నీళ్లు తెచ్చిన అని ఇక్కడ ఉన్న బి ఆర్ ఎస్ నాయకుడు చెప్పుకుంటున్నాడని పాలమూరు రంగారెడ్డి మీద ఎవరి తోనే వ్యాసాలు రాయించుకుని ఆయన పేరు పెట్టుకుంటాడని ఎమ్మెల్యే మేఘారెడ్డి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై విమర్శలు చేశారు. వనపర్తి నియోజకవర్గం లో





90 మంది సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతున్నామని 90 మందిలో సగం మంది మహిళ సర్పంచ్ లు ఉన్నారు కానీ ఈ కార్యక్రమం కు సర్పంచ్ లు రాలేదు గిర్పంచ్లు వచ్చారు ఇప్పటి నుండి సర్పంచ్ లు రావాలన్నారు. వనపర్తి లో ఒకటే కాంగ్రెస్ ఉందని కార్యకర్తల అభివృద్ధి కోసం నాలుగు మెట్లు దిగడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే వివరించారు.

**పార్టీ కోసం పని చేయని వాళ్లకు పదవులునండవు.... రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, జిల్లా డిసిసి అధ్యక్షులు శివ సేనా రెడ్డి**

కార్యకర్తలను కాపాడుకోలేని వారిని పని చేయని మండల అధ్యక్షులను తొలగిస్తామని పార్టీకి పని చేయకుండా పదవులు కావాలంటే మాత్రం కాదని నాకు వాళ్లు తెలుసు వీళ్ళు తెలుసు అంటే సరిపోదని ఎవరు చెప్పిన వినే ప్రసక్తే లేదని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, జిల్లా డిసిసి అధ్యక్షులు శివ సేనా రెడ్డి అన్నారు. సాధారణ కార్యకర్త కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి కష్టసుఖాలు అన్ని తెలుసునని కరుడు కట్టిన కార్యకర్తలకు అన్ని పదవులు వస్తాయని అవకాశాలు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఆయా మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో ఘనంగా 5 వ రోజు పత్రీజీ ధ్యాన మహాయాగం..

## పీఎస్ఎస్ఎం ప్రాజెక్ట్స్

**ఆమనగల్, డిసెంబర్ 25 (నిజాయితీ) :** ధ్యాన భాగ్యనగర్ ట్రస్ట్, ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ ఏవీలను ప్రదర్శించారు. అనంతరం ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్, భాగ్యనగర్ ట్రస్ట్ లు రెండు కూడా ఎంతో ఐక్యమత్యంతో పనిచేస్తున్నాయని తెలిపారు. 2026లో మహేశ్వర మహా పిరమిడ్ మరింత అభివృద్ధికి ఓ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామన్నారు. ద్వారకానివాస్ లో ఏయిర్ కండిషన్ రూమ్ లతో అధ్భుతమైన వసతిని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది అన్నపూర్ణేశ్వరీ లో 50 శాతం చిరుధాన్యాల ఆహారాన్ని అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే వచ్చే ఏడాది మార్చిలోగా పత్రీజీ శక్తి స్థల్ ను పూర్తిచేస్తామని, రోడ్లు వేయిస్తామని చెప్పారు. అందరం కలిసి బ్రహ్మర్షి పత్రీజీ కలలు కన్నా ఆధ్యాత్మిక కేంద్రంగా కైలాసపురిని తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు సేత్ బాలకృష్ణ మాట్లాడుతూ మహేశ్వర మహా పిరమిడ్ పీఎస్ఎస్ఎం కు హెడ్ క్వార్టర్స్ లాంటిదన్నారు. ఇక్కడ ధ్యానులు సాధన చేసేందుకు పార్వతీహాల్, వసతికోసం ద్వారకానివాస్ ఉన్నాయని చెప్పారు. అన్నపూర్ణేశ్వరీలో నిత్యాన్నదానం జరుగుతుందని, ప్రతి పిరమిడ్ మాస్టర్ తరుచుగా మహేశ్వర మహాపిరమిడ్ కు వచ్చి ధ్యాన సాధన చేయాలని సూచించారు. అనంతరం హైదరాబాద్, భాగ్యనగర్ ట్రస్ట్ సభ్యులను ఘనంగా సన్మానించారు



**బ్రహ్మవిద్వరిష్ట తటవర్తి రాజ్యలక్ష్మీ సందేశం**

తన అనారోగ్యాన్ని తగ్గించుకునేందుకు తాను ధ్యాన మార్గంలోకి వచ్చానని బ్రహ్మ విద్వరిష్ట తటవర్తి రాజ్యలక్ష్మీ తెలిపారు. అయితే ధ్యానం ఒక్క అనారోగ్యం తగ్గించుకునేందుకే కాదని, ఆ పరమాత్ముడి గురించి తెలుసుకోవడానికి అన్న విషయం తెలుసుకున్నానని తెలిపారు. సృష్టి ఆరంభం నుంచే ధ్యానం ఉందన్నారు. ఎన్నో జన్మల పుణ్యఫలం ఉంటేనే ధ్యాన మార్గంలోకి రాగలమని స్పష్టం చేసారు. ఆత్మజ్ఞానం తెలుసుకునేందుకు ధ్యాన సాధన చేయాలని సూచించారు. త్రికరణ శుద్ధిగా ధ్యానం చేస్తే మనలో శక్తి పదింతలు పెరుగుతుందని, ఎప్పుడైతే ఆత్మశక్తి పెరుగుతుందో అప్పుడు ఏ అనారోగ్యాలు మన దరిచేరవని స్పష్టం చేసారు. ఎప్పుడు పరమాత్ముడిపై కృతజ్ఞతాభావంతో ఉంటే బ్రహ్మజ్ఞానం పొందగలమని చెప్పారు.ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని,






శాకాహారం తినాలని పిలుపునిచ్చారు.

**బ్రహ్మర్షి జక్కారాఘవరావు సందేశం**

ప్రతి పీఎస్ఎస్ఎం మాస్టర్ ఆధ్యాత్మిక శాస్త్రవేత్తగా ఎదగాలని బ్రహ్మర్షి పత్రీజీ సంకల్పమని బ్రహ్మర్షి జక్కా రాఘవరావు తెలిపారు. మన వాస్తవికత తెలియాలంటే ధ్యానం ఒక్కటే మార్గమని స్పష్టం చేసారు. ధ్యానం ద్వారా మనలోకి అపారమైన శక్తి ప్రవేశిస్తుందని తెలిపారు. మనిషి ఉన్నత స్థితికి ఎదగాలంటే సాధన, స్వాధ్యాయం, సజ్జన సాంగత్యం చేయాలని బ్రహ్మర్షి పత్రీజీ చెప్పేవారని గుర్తుచేసారు. ధ్యాన సాధనతో మానసిక పరిపక్వత, బుద్ధి వికాసం చెందుతుందన్నారు. ఏది ఆశించకుండా ధ్యానం చేయాలని అప్పుడే మంచి ఫలితం ఉంటుందని చెప్పారు, ధ్యానం ద్వారా మనం భూమిపైకి ఏమి సాధించడానికి వచ్చాము, మన లక్ష్యాలు ఏమిటీ అనే విషయాలు స్పష్టంగా తెలుస్తాయని తెలిపారు. అనంతరం బ్రహ్మర్షి జక్కారాఘవరావును, ది పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ హైదరాబాద్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ధ్యానరత్న దాట్ల రాయజగపతిరాజ్, సీనియర్ పిరమిడ్ మాస్టర్లు ఘనంగా సన్మానించారు.



**ప్యానెల్ డిస్కషన్స్**

పత్రీజీ ధ్యాన మహాయాగంలో ఐదవ రోజు నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్ లో స్వాధ్యాయం అనే అంశం గురించి చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు దాట్ల రాయజగపతి రాజు, శ్రీనివాస్ రెడ్డి, డి. శివప్రసాద్, కిషన్ రెడ్డి లు పాల్గొన్నారు. పిరమిడ్ మాస్టర్ సౌమ్య కృష్ణమోహన్ హోస్ట్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ధ్యానం, స్వాధ్యాయం, సజ్జన సాంగత్యం వేరువేరు కాదన్నారు. రచయిత ఆత్మతో కూడి రాసిన పుస్తకాలను చదవాలని సూచించారు. డి శివప్రసాద్ మాట్లాడుతూ ఇచ్చాశక్తి, క్రియాశక్తి, ధ్యాన శక్తి, ఈ మూడు కలిస్తే స్వాధ్యాయం, సజ్జన సాంగత్యం అని స్పష్టం చేసారు. మనసులో వికల్పాలు పోవాలంటే స్వాధ్యాయం చేయాలని సూచించారు. భారతదేశంలో వేదాలు, భగవద్గీత, ఉపనిషత్తులు వంటి ప్రామాణిక గ్రంథాలు ఉన్నాయని దాట్ల రాయజగపతిరాజు తెలిపారు. శాస్త్ర ప్రామాణికమైన గ్రంథాలు చదవాలని సూచించారు.ప్రతి యువకుడు భారతదేశ జ్ఞాననిధిని తెలుసుకోవాలన్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ గురువులు రచించిన పుస్తకాల ద్వారా తనకు ఎన్నోసమస్యలకు పరిష్కారం దొరికిందని తెలిపారు. పతంజలి యోగ శాస్త్రం పుస్తకం ఎంతో అధ్భుతంగా ఉందని చెప్పారు.


# నాగర్ కర్నూల్ సిసి రోడ్డు పనులను ప్రారంభం



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 25 (నిజాయితీ):** నాగర్‌కర్నూల్ సిసి రోడ్డు పనుల ప్రారంభం 22వ వార్డులో సిసి రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన్డ్డి అనేక సంవత్సరాలుగా సిసి రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజల అవసరాన్ని గమనించి దామోదర్ రెడ్డి గారి చొరవతో సిసి రోడ్డు వేస్తున్నందుకు కొన్ని సంవత్సరాలు నిరీక్షించిన కల నెరవేరినందుకు కాలనీవాసులు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తీగల సునేంద్రకు ధన్యవాదాలు తెలిపారు
ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు

# క్లాస్మేట్ క్లబ్ నాగర్‌కర్నూల్ జిల్లా, డివిజన్ నూతన కమిటీలు ఏర్పాటు

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 25 (నిజాయితీ) :** నాగర్‌కర్నూల్ జిల్లా, డివిజన్ క్లాస్మేట్ క్లబ్ నూతన కమిటీలు ఏర్పాటు
2016 సంవత్సరానికి గాను క్లాస్మేట్ క్లబ్ నూతన జిల్లా కమిటీ, డివిజన్ కమిటీల ఎన్నిక జరిగింది.
నాగర్‌కర్నూల్ జిల్లా క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షులుగా నాగం చంద్రమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చిగుళ్ల రమణ కుమార్, కోశాధికారిగా ఖాజా నూతనంగా ఎంపికయ్యారు. నాగర్‌కర్నూల్ డివిజన్ క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షులుగా ఎల్. కోదండ రాములు, ప్రధాన కార్యదర్శిగా



నరసింహులు, కోశాధికారిగా ఆర్. సురేందర్ నూతనంగా ఎంపికయ్యారు. నూతన కమిటీల్లో ఆయా బాధ్యతలు చేపట్టిన సభ్యులను క్లాస్మేట్ క్లబ్ సీనియర్ నేతలు అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు వాస రాఘవేందర్, లక్ష్మణ్ డాక్టర్, దత్తు సేటు, రాష్ట్ర కోశాధికారి పరమేశ్వర్, దర్శి రాజయ్య, కెపీ ప్రసాద్, పెద్దపల్లి లక్ష్మణ్, సంబు శ్రీను, గుడిపల్లి నిరంజన్, కూనరవికుమార్, జాఫర్, కరుణాకర్ రెడ్డి, ఎస్. పాండు, ప్రదీప్, రిటైర్డ్ జిహెచ్ఎంలు పాండురంగయ్య, వెంకట్ శెట్టి, సంజీవయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. క్లాస్మేట్ క్లబ్ కార్యక్రమాలు మరింత విస్తరించాలని తీర్మానం చేశారు.

శుక్రవారం, డిసెంబర్ 26, 2025
TGTEL/25/A3750 ...నిజమే...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# టికెట్ రేట్ కంటే పాప్ కార్న్ రేట్ ఎక్కువ అయింది



సినిమా టికెట్ రేట్లతో పోలిస్తే థియేటర్లలో పాప్‌కార్న్, కూల్‌డ్రింక్స్ ధరలే ఎక్కువగా ఉన్నాయన్న అభిప్రాయం ఇటీవలి కాలంలో సినిమా ప్రేక్షకుల నుంచి వినిపిస్తోంది. ఒక మధ్యతరగతి కుటుంబం సినిమా చూడాలంటే టికెట్‌తో పాటు ఇతర ఖర్చులు కలిపి ఒక్కొక్కరిపై కనీసం రూ.500 వరకు ఖర్చవుతోందని సినీ అభిమానులు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో థియేటర్లకు వెళ్లడం కష్టమవుతోందన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, ఇదే అంశంపై సినీ దర్శకుడు తేజ కూడా స్పందించారు. టికెట్ రేట్ల కంటే థియేటర్లలో పాప్‌కార్న్, ఇతర ఆహార పదార్థాల ధరలే ఎక్కువగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. థియేటర్లలో వాస్తవంగా ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తేజ అన్నారు. సినిమా టికెట్ రేట్లు, షూటింగ్ ప్రోత్సాహకాలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం గురువారం సమావేశం నిర్వహించింది. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి తేజతో పాటు పలువురు పంపిణీదారులు, సినిమా రంగ ప్రతినిధులు హాజరయ్యారు. టికెట్ రేట్లపై సమగ్ర చర్చఏపీలో సినిమా షూటింగ్‌లకు ఇస్తున్న రాయితీలు, ఇప్పటి వరకు అమలులో ఉన్న జీఓలు, భవిష్యత్‌లో తీసుకోవాల్సిన నిర్ణయాలపై ఏపీ ప్రభుత్వం ఒక అంతర్గత సమావేశాన్ని నిర్వహించుకుంది. టికెట్ రేట్ల పెంపుపై కోర్టుల తీర్పులు, తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై కూడా చర్చించింది. ఈ సమావేశానికి హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, న్యాయశాఖ కార్యదర్శి, ఎఫ్‌డీసీ అధికారులు, సినీ నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డైరెక్టర్ లు హాజరయ్యారు.ఒకే జీఓపై నిర్ణయంఈ సమావేశం అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ప్రతి సినిమాకు టికెట్ రేట్లు పెంచడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. టికెట్ రేట్లకు సంబంధించి ఒకే జీఓ ఉండేలా నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. పెద్ద బడ్జెట్ సినిమాల్లో ఆర్టిస్టుల రెమ్యునరేషన్ అంశంపైనా చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని.మంత్రి తెలిపారు. డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలతో విడిగా సమావేశాలు నిర్వహించి సినిమా పరిశ్రమ సమస్యలను విని పరిష్కారం చూపుతామని అన్నారు దుర్గేష్. తెలుగు సినిమా పాన్ వరల్డ్ స్థాయికి ఎదిగిందని, వేల కోట్ల బడ్జెట్‌లతో సినిమాలు రూపొందుతున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాంసినిమా షూటింగ్‌లకు ప్రోత్సాహం, టికెట్ రేట్ల అంశాలపై జరిగిన ఈ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన సినీ దర్శకుడు తేజ, థియేటర్లలో ప్రస్తుతం ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. టికెట్ రేట్లతో పోలిస్తే పాప్‌కార్న్, ఇతర ఆహార పదార్థాల ధరలే ఎక్కువగా ఉండటం ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేస్తోందని అన్నారు. ఓటిటి వేదికలు, పైరసీ కారణంగా సినిమా పరిశ్రమకు గణనీయమైన నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. పరిశ్రమ వైపు నుంచి తమ అభిప్రాయాలను స్పష్టంగా ప్రభుత్వం ముందు ఉంచామని, తెలుగు సినిమా ప్రపంచ స్థాయిలో మరింత గుర్తింపు పొందేలా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తేజ అభిప్రాయపడ్డారు

# 5 సినిమాలు లైన్‌లో పెట్టిన అల్లు అర్జున్



పుష్ప సినిమాతో గ్లోబల్ రేంజ్ గుర్తింపు తెచ్చుకున్న అల్లు అర్జున్ ఇప్పుడు తన తదుపరి ప్రాజెక్టులను ఎంతో పక్కాగా ప్లాన్ చేస్తున్నారు. రాబోయే రెండేళ్లలో ఆయన నుంచి రాబోయే ఐదు భారీ సినిమాల వివరాలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తున్నాయి. కేవలం తెలుగులోనే కాకుండా పాన్ వరల్డ్ స్థాయిలో తన సత్తా చాటడానికి బన్నీ సిద్ధమయ్యారు. ఆ క్రేజీ సినిమాలేవో చూద్దాం.అట్లీతో భారీ సైన్స్ ఫిక్షన్ ప్రస్తుతం అల్లు అర్జున్ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఒక భారీ పాన్ వరల్డ్ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాను సుమారు రూ. 800 కోట్ల బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఈ చిత్రంలో బన్నీ మునుపెన్నడూ చూడని విధంగా మల్టిపుల్ లుక్స్‌లో కనిపించబోతున్నారు. ముఖ్యంగా హాలీవుడ్ టెక్నీషియన్ల ఆధ్వర్యంలో తెరకెక్కుతున్న 'అండర్ వాటర్' (నీటి అడుగున) పోరాట సన్నివేశాలు ఈ సినిమాకే హైలైట్ అని తెలుస్తోంది. ఈ చిత్రం 2027 వేసవిలో విడుదలయ్యే అవకాశం ఉంది.సందీప్ రెడ్డి వంగాతో వైల్డ్ యాక్షన్'యానిమల్' సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర ప్రకంపనలు సృష్టించిన సందీప్ రెడ్డి వంగాతో అల్లు అర్జున్ ఒక సినిమా కమిట్ అయ్యారు. వీరిద్దరి కాంబినేషన్ అనౌన్స్ అయినప్పటి నుంచే ఫ్యాన్స్‌లో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం సందీప్ ప్రభాస్‌తో 'స్పిరిట్' సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. అది పూర్తయిన వెంటనే 2027 చివరిలో లేదా 2028లో బన్నీతో సినిమా పట్టాలెక్కే అవకాశం ఉంది.ప్రశాంత్ నీల్, బోయపాటి శ్రీను..కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కూడా అల్లు అర్జున్ కోసం ఒక పవర్‌ఫుల్ స్క్రిప్ట్ సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో వచ్చే సినిమా హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది. అలాగే 'సరైనోడు' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బోయపాటి శ్రీనుతో మరో మాస్ ఎంటర్టైనర్ చేయడానికి బన్నీ సుముఖంగా ఉన్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో ఈ సినిమా ఉండే అవకాశం ఉంది.పుష్ప 3 %-% ది రాంపేజ్..అన్నిటికంటే ముఖ్యంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నది 'పుష్ప 3' కోసం. పుష్ప 2 తర్వాత ఈ సిరీస్ ముగిసిపోదు అని, పార్ట్ 3 కూడా ఉంటుందని ఇప్పటికే మేకర్స్ హింట్ ఇచ్చారు. ఈ సినిమాను 2028 నాటికి విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారట. సుకుమార్ విజన్ ప్రకారం ఈ మూడో భాగం అంతర్జాతీయ స్మగ్లింగ్ నేపథ్యంలో మరింత భారీగా ఉండబోతోంది.అల్లు అర్జున్ లైనప్ చూస్తుంటే ఆయన కేవలం టాలీవుడ్ స్టార్‌గానే కాకుండా ఇండియన్ సినిమాను ఏలే గ్లోబల్ స్టార్‌గా ఎదగడానికి సిద్ధమయ్యారని స్పష్టమవుతోంది. అట్లీ, సందీప్ వంగా, ప్రశాంత్ నీల్ వంటి టాప్ డైరెక్టర్లతో ఆయన చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఎన్ని రికార్డులను తిరగరాస్తాయో వేచి చూడాలి. బన్నీ ఫ్యాన్స్‌కు మాత్రం రాబోయే రోజుల్లో పూనకాలు ఖాయం!

# స్మైల్‌తో కట్టిపడేస్తున్న బ్యూటీ ఆషికా అందానికి ఫిదా

అందాల ముద్దుగుమ్మ ఆషికా రంగనాథ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు ఈ మధ్య వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది. ఇక ఏ కాస్త సమయం దొరికినా సరే ఈ బ్యూటీ తన బ్యూటిపుల్ ఫొటోస్ షేర్ చేస్తూ సోషల్ మీడియాలో నానా హంగామా చేస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లూ కలర్ లెహెంగా ధరించి, తన క్యూట్‌నెస్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.కన్నడ బ్యూటీ ఆషికా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ చిన్నది 2016లో క్రేజీ బాయ్ అనే కన్నడ మూవీతో ఇడస్ట్రీకి పరిచయం అయయింది.మొదటి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ చిన్నది తర్వాత రాంబో2, మధగజ , రేమ్మో వంటి సినిమాల్లో నటించి మెప్పించింది. అక్కడ వరస ఆఫర్స్ అందుకుంటూ క్రేజీ హీరోయిన్‌గా మంచి గుర్తింపు సంపాదించుకుం ది.కన్నడ బ్యూటీ ఆషికా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ చిన్నది 2016లో క్రేజీ బాయ్ అనే కన్నడ మూవీతో ఇడస్ట్రీకి పరిచయం అయయింది. మొదటి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ చిన్నది తర్వాత రాంబో2, మధగజ , రేమ్మో వంటి సినిమాల్లో నటించి మెప్పించింది. అక్కడ వరస ఆఫర్స్ అందుకు ంటూ క్రేజీ హీరోయిన్‌గా మంచి గుర్తింపు సంపాదించుకుంది.తర్వాత కళ్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంలో నటించి, ఈ మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చి, టాలీవుడ్ అభిమానుల మనసు దోచుకుంది. ఈ మూవీ తర్వాత నాగార్జున సరసన నా సామి రంగ మూవీలో నటించి తన నటన, అందంతో ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. దీంతో ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది.తర్వాత కళ్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంలో నటించి, ఈ మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చి, టాలీవుడ్ అభిమానుల మనసు దోచుకుంది. ఈ మూవీ తర్వాత నాగార్జున సరసన నా సామి రంగ మూవీలో నటించి తన నటన, అందంతో ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. దీంతో ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది.నా సామిరంగ తర్వాత మిస్ యూ మూవీలో కూడా నటించి మెప్పించింది. దీని తర్వాత ఈ చిన్నది ఏకంగా టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి సరసనే ఛాన్స్ కొట్టేసింది. విశ్వంభర మూవీతో ఈముద్దుగుమ్మ నటిస్తుంది. వరసగా అవకాశాలు అందుకుంటూ టాలీవుడ్‌లో ఈ బ్యూటీ తన సత్తాచాటుతుందనే చెప్పాలి.నా సామిరంగ తర్వాత మిస్ యూ మూవీలో కూడా నటించి మెప్పించింది. దీని తర్వాత ఈ చిన్నది ఏకంగా టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి సరసనే ఛాన్స్ కొట్టేసింది. విశ్వంభర మూవీతో ఈముద్దుగుమ్మ నటిస్తుంది. వరసగా అవకాశాలు అందుకుంటూ టాలీవుడ్‌లో ఈ బ్యూటీ తన సత్తాచాటుతుందనే చెప్పాలి.ఇక ఈ చిన్నది ప్రస్తుతం రవితేజ సరసన భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో నటించింది, ఈ మూవీ తర్వలో విడుదల కానుంది. దీంతో మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటూ ఈ అమ్మడు తన అందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది.ఇక ఈ చిన్నది ప్రస్తుతం రవితేజ సరసన భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో నటించింది, ఈ మూవీ తర్వలో విడుదల కానుంది. దీంతో మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటూ ఈ అమ్మడు తన అందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది.తాజాగా ఆషికా బ్లూకలర్ లెహెంగాలో ఉన్న ఫొటోస్ తన ఇన్ స్టాలో షేర్ చేసింది. ఇందులో ఈ అమ్మడు చాలా సింపుల్‌గా కనిపిస్తూ, అందం చందాలతో కట్టిపడేసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయితాజాగా ఆషికా బ్లూకలర్ లెహెంగాలో ఉన్న ఫొటోస్ తన ఇన్ స్టాలో షేర్ చేసింది. ఇందులో ఈ అమ్మడు చాలా సింపుల్‌గా కనిపిస్తూ, అందం చందాలతో కట్టిపడేసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి



# 5 ఏళ్ల వయసులో 25 ఏళ్ల భామలా మెరిసిపోతున్న నటి!



ఒక్క సినిమాతోనే దేశవ్యాప్తంగా సెన్సేషన్? సృష్టించిన ఆ నటి గుర్తుందా? ఆమె వెండితెరపై కనిపించి దశాబ్దాలు గడుస్తున్నా, నేటికీ ఆమె అందం ఏమాత్రం తగ్గలేదు. 50 ఏళ్లు దాటిన వారు సాధారణంగా మోకాళ్ల నొప్పులు, నీరసం అంటూ ఇబ్బంది పడుతుంటారు. కానీ ఈమె మాత్రం 55 ఏళ్ల వయసులో కూడా ఎంతో ఉత్సాహంగా వర్కౌట్లు చేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. రీసెంట్?గా ఆమె సోషల్? మీడియాలో షేర్? చేసిన ఒక ఫిట్?నెస్? వీడియో ఇప్పుడు వైరల్? అవుతోంది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, ఈ వ్యాయామం చేయడానికి మీరు జిమ్?కు వెళ్లక్కర్లేదు, ఖరీదైన పరికరాలు కూడా అవసరం లేదు. ఇంతకీ ఆ 'ఎవర్?గ్రీన్? బ్యూటీ' ఎవరో, ఆమె చెప్పే ఆ ఫిట్?నెస్? మంత్రం ఏంటో తెలుసుకుందాం.సాధారణంగా ఫిట్?గా ఉండాలంటే కార్డియో వ్యాయామాలు వేరుగా, బరువులు ఎత్తే స్ట్రెంత్? ట్రైనింగ్? వేరుగా చేయాలని అనుకుంటారు. కానీ ఈ నటి మాత్రం రెండింటినీ కలిపి చేసే ఒక సింపుల్? వర్కౌట్?ను పరిచయం చేసింది. మౌంటైన్? క్లైంబర్స్? అంటే నేలపై చేతులు ఉంచి, పరిగెడుతున్నట్లుగా కాళ్లను మార్చి మార్చి కదిలించే ఈ వ్యాయామం వల్ల గుండె వేగం పెరుగుతుంది. అదే సమయంలో చేతులు, పొత్తికడుపు కండరాలు దృఢంగా మారుతాయి. ఈ వర్కౌట్? కోసం ఎక్కడికో వెళ్లనవసరం లేదు. ఇంట్లో లేదా ఆఫీసులో కొంచెం ఖాళీ సమయం దొరికినా దీనిని ప్రాక్టీస్? చేయవచ్చని ఆమె సూచిస్తోంది.ఆరోగ్యమే మహాభాగ్యంకేవలం వ్యాయామం మాత్రమే కాకుండా, మానసిక ప్రశాంతత కోసం ఆమె నిరంతరం ప్రయత్నిస్తుంటుంది. వయసు పెరుగుతున్న కొద్దీ కండరాల సాంద్రత తగ్గిపోతుంటుందని, అందుకే ప్రతిరోజూ ఇలాంటి చిన్నపాటి కసరత్తులు చేయడం వల్ల శరీరం ఫ్లెక్సిబుల్?గా ఉంటుందని ఆమె తన అభిమానులకు వివరిస్తోంది. ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, రోజూ కనీసం 15 నిమిషాలు కేటాయిస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని ఆమె పేర్కొంది.తన అద్భుతమైన చిరునవ్వుతో, ఫిట్?నెస్?తో అందరినీ ఆకట్టుకుంటున్న ఆ నటి మరెవరో కాదు.. 'మైనే ప్యార్? కియా' ఫేమ్? భాగ్యశ్రీ! అవును, రాధేశ్యామ్? వంటి సినిమాలతో తెలుగులోనూ సందడి చేసిన ఈమె, ఈ వయసులో కూడా ఇంత యాక్టివ్?గా ఉండటం నిజంగా గ్రేట్?. సోషల్? మీడియా వేదికగా ఆమె తరచుగా తన హెల్త్? టిప్స్?ని షేర్? చేస్తూ ఫాలోవర్లకు స్ఫూర్తినిస్తోంది.

# అలా చేసి ఉంటే ఇమ్మాన్యుయేల్‌దే బిగ్‌బాస్ టైటిల్



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 ఇటీవలే ముగిసింది. కామనర్ గా హౌస్ లోకి అడుగు పెట్టిన పవన్ కల్యాణ్ పడాల బిగ్ బాస్ టైటిల్ విన్నర్ గా నిలిచాడు. చివరి వరకు విన్నర్ అవుతుందనుకున్నతనూజ రెండో ప్లేసుతో సరిపెట్టుకుంది. డిమాన్ పవన్ మూడో ప్లేసుతో బయటకు వెళ్లిపోయాడు. ఈ సీజన్ లో అత్యంత దురదృష్టవంతుడు ఎవరంటే జబర్దస్త్ ఇమ్మాన్యుయేలే అని చెప్పుకోవచ్చు. సీజన్ ప్రారంభం నుంచి హౌస్ లో టాప్ కంటెస్టెంట్ గా కొనసాగాడు ఇమ్మూ. ఫిజికల్ టాస్కుల్లో సత్తా చాటాడు. తన కామెడీతో ఆడియెన్స్ కు మస్త్ వినోదం అందించాడు. ఒకానొకదశలో ఇమ్మూనే బిగ్ బాస్ విన్నర్ అని చాలామంది ఫిక్స్ అయిపోయారు. కానీ చివరకు నాలుగో ప్లేసుతో సరిపెట్టుకున్నాడు. ఇది ఇమ్మూ అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. గతంలో బిగ్ బాస్ కంటెస్టెంట్ గా పార్టిసిపేట్ చేసిన జబర్దస్త్ రోహిణి, ముక్కు అవినాశ్ కూడా ఈ విషయంపై స్పందించారు. కమెడియన్స్ ఎప్పటికీ బిగ్ బాస్ విన్నర్స్ అవ్వలేరంటూ కామెంట్స్ చేశారు. తాజాగా బిగ్ బాస్ మాజీ కంటెస్టెంట్, ప్రముఖ యూట్యూబర్ టేస్టీ తేజ ఓ ఇంటర్వ్యూలో దీనిపై రియాక్ట్ అయ్యాడు. కమెడియన్స్ బిగ్ బాస్ విన్నర్స్ అవ్వలేరు అనే వ్యాఖ్యలపై ప్రశ్నించగా ఆసక్తికర సమాధానం ఇచ్చాడు.' అయిపోయారు జనాలు. ఇమ్మాన్యుయేల్ దానికి అతీతుడు అని నాకు అనిపించింది. బిగ్ బాస్ లో గేమ్స్ పరంగా, టాస్కుల పరంగా అతను నెక్స్ట్ లెవల్ లో ఆడాడు. అయితే ఇమ్మాన్యుయేల్ నామినేషన్స్ లోకి ఎక్కువగా రాకపోవడం వల్ల వాడికి ఓట్ బ్యాంక్ అనేది ఫామ్ అవ్వలేదు. అది అతనికి బిగ్గెస్ట్ మైనస్. బిగ్ బాస్ లో జరిగే కంటెంట్ చూసి జనాలు ఓట్ వేస్తారు. . ఇక్కడ అదే హాజరిగింది. ఒకవేళ ఇమ్మాన్యుయేల్ నామినేషన్స్ లో ఉండి ఉంటే ఇమ్మాన్యుయేల్ ని మించిన విన్నర్ లేదు' అని టేస్టీ తేజ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.

# ఆ టాలీవుడ్ హీరో అంటే పిచ్చి



మైదానంలో దిగితే చాలు ఫోర్లు, సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లను వణికించే ఆ క్రికెట్ దిగ్గజం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన బ్యాటింగ్ ఎంత దూకుడుగా ఉంటుందో, ఆయన మాటలు కూడా అంతే సరదాగా ఉంటాయి. అయితే తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్ సర్కిల్స్‌లో వైరల్ అవుతున్నాయి. తనకు తెలుగు సినిమాలంటే ఎంతో ఇష్టమని, ముఖ్యంగా ఒక టాలీవుడ్ స్టార్ హీరోను తాను ఆరాధిస్తానని ఆయన వెల్లడించారు. బాలీవుడ్ సినిమాల కంటే మన తెలుగు సినిమాల్లో ఉండే మాస్ ఎలిమెంట్స్ అంటే తనకు పిచ్చి అని ఆయన చెప్పుకొచ్చారు. ఇంతకీ ఆ డాషింగ్ ఓపెనర్ మనసు గెలుచుకున్న ఆ టాలీవుడ్ 'సూపర్ స్టార్' ఎవరో తెలుసుకుందాం%ొ%ఒకప్పుడు కేవలం సౌత్ ఇండియాకే పరిమితమైన తెలుగు సినిమాలు, ఇప్పుడు పాన్ ఇండియా లెవల్లో దూసుకుపోతున్నాయి. దీనిపై స్పందిస్తూ, తాను గత కొంతకాలంగా హిందీ సినిమాల కంటే తెలుగు సినిమాలను చూడటానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నానని సదరు క్రికెటర్ తెలిపారు. తెలుగు సినిమాల్లో ఉండే యాక్షన్ సీక్వెన్స్, ఎమోషన్స్ చాలా సహజంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా డబ్బింగ్ సినిమాల ద్వారా తెలుగు హీరోలందరూ ఉత్తరాది ప్రేక్షకులకు చాలా దగ్గరయ్యారని ఆయన గుర్తు చేశారు.సదరు స్టార్ హీరో నటించిన ఒక భారీ హిట్ సినిమా చూసినప్పటి నుంచి తాను ఆయనకు వీరాభిమానిగా మారిపోయానని ఆయన వెల్లడించారు. "ఆయన నడక, ఆ బాడీ లాంగ్వేజ్ మరియు ఆ డైలాగ్ డెలివరీ అద్భుతంగా ఉంటాయి. ఆయన స్క్రీన్ మీద కనిపిస్తే ఆ ఎనర్జీనే వేరు" అంటూ ప్రశంసల జల్లు కురిపించారు. ఆ హీరో సినిమాలను తాను మిస్ కాకుండా చూస్తానని, తన కుటుంబ సభ్యులు కూడా తెలుగు సినిమాలను ఎంజాయ్ చేస్తారని ఆయన ఈ సందర్భంగా పంచుకున్నారు.టాలీవుడ్ సినిమాలకు ఫిదా అయిన ఆ క్రికెట్ లెజెండ్ మరెవరో కాదు.. మన ముల్తాన్ సుల్తాన్ వీరేంద్ర సెహ్వాగ్! అవును, సెహ్వాగ్ కు తెలుగు సినిమాలంటే చాలా ఇష్టమట. తన ఫేవరెట్ హీరో ఎవరన్న ప్రశ్నకు ఆయన ఏమాత్రం ఆలోచించకుండా సూపర్ స్టార్ మహేష్ బాబు పేరును చెప్పారు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayathi@gmail.com Website : nijamenijayathi.com